# ప్రయాణంలో పదనిసలు

రాత్రి పదకొండూ పదిహేడు నిము షాలకి సుముహూర్తం శుభంగా జరిగిపోయింది. ఆ పైన మిగిలిన తంతులన్నిటికీ ఓ గంట పై చిలుకు పట్టింది. పెళ్లికొడుకూ, పెళ్లికూతురూ ఇంకా పీటల మీదనే వున్నారు.

టైమ్ పన్నెండున్నరవుతుంది.

ఆ పెళ్లికని మా ఊరు నుంచి తరలి వచ్చిన వారిలో కొంత మంది తిరుగు ప్రయాణానికి సిద్ధమైపోయారు.

ఆ విషయం తెలియడం తోటే మునసబు గారు ఉగ్రుడై పోయాడు. ఆయనే పెళ్లి కొడుకు తండ్రి. అధికారికంగా 'మాజీ' అయినా, ఊళ్లో ఆయన పలుకుబడేమీ తగ్గలేదు. ఇప్పటికీ ఎన్నో తగాదాలు ఆయన వల్లనే పరిష్కార మవుతున్నాయ్. ఆ పెళ్లికి మూడు బస్సుల మీద జనం తరలి వచ్చారంటే అది ఆయన మీదుండే గౌరవమే!

"మన వాళ్లంతా ఉదయం టిఫిన్లూ కాఫీలూ అయ్యాక బయల్దేరతారని నేను ఆడపెళ్లి వారికి చెప్పాను. వాళ్ల ఆ ఏర్పాట్లు చేసుకొంటున్నారు.యిప్పుడెవరూ వెళ్ళొద్దు" అని ఖండితంగా చెప్పాడాయన.

అందరూ బిక్కమొహాలేశారు. ఓ పెద్దాయన చొరవచేసి ముందుకొచ్చి ఆయనకి నచ్చచెప్పాడు. "అందరూ వెళ్లండి బాబూ! ఆడవాళ్లూ, పిల్లలూ... ఇంకా ఏమైనా జాగా వుంటే కొన్ని పెద్దతలకాయలూ ఒక బస్సులో వెడతారు. మిగిలిన రెండు బస్సులూ మీరన్నట్టు రేపు ఉదయమే బయలు దేరతాయ్ ..." అన్నాడు.

మరో యిద్దరు ఆయనకి వంతపాడారు. చాలామంది ఆడాళ్లు పిల్లల్ని వదిలి వచ్చారు గనుకనూ, తెల్లవారుతూనే ఇంటి పనులు చూసుకోవాలి గనుకనూ వాళ్ళని పంపించె య్యడం మంచిదని సిఫార్సు చేశారు.

"అయితే, సరే" అన్నారు మునసబు గారు.

ఆ క్షణంలో నేను ఆయన ప్రక్కనే నిలబడి వుండడం ముప్పొచ్చింది. "ఈ బస్సులో నువ్వూ వెళ్ళవోయ్ మూర్తీ... అంతా ఆడాళ్లు, పిల్లలూ గనుక డ్రయివర్ని కొంచెం నెమ్మదిగా తీసుకెళ్లమని చెప్పు" అని హుకుం జారీ చేశాడాయన.

మనసులో ఇష్టం లేకపోయినా గంగిరెద్దులా బుర్రూపేను.

బస్సు దగ్గర స్వయంగా తనే నిలబడి మగవాళ్లెవరూ ఎక్కిపోకుండా కంట్రోల్ చేశాడు.

ఈ వారం శృంగార కథ

సుమారు పాతిక మంది పిల్లలూ, ముప్పైకి పైచిలుకుగా ఆడవాళ్లూ, బాగా తలపండిపోయిన మగ వృద్ధులు ఓ పదిమందీ.,. బస్సులో సర్దుకోగా, ఆఖరుగా నేను ఎక్కాను.

మహాగోలగా వుందా లోపల.

కూర్చోడానికి నాకెక్కడా జాగా కన్పించ లేదు. ఈ చివరి నుంచి ఆ చివరకీ, ఆ చివర నుంచీ ఈ చివరకీ కండక్టర్ లాగా మూడు సార్లు తిరిగాను. ఏమీ ప్రయోజనం కన్పించ లేదు. పైనున్న రాడ్ పట్టుకుని అసహాయంగా దిక్కులు చూస్తూ వుండిపోయాను.

ఊళ్లో నుంచి పెద్ద రోడ్డు మీదికొచ్చింది బస్సు.

"యిదిగో మూర్తీ... యిలారా..."

తల తిప్పి వెనక్కి చూశాను. ఆమె భానుమతి! వరహాలరావు భార్య.వరహాలరావు, మా పెద్దన్నయ్యా ఒక ఈడువాళ్లు. మా యాడు. సాయిబాబా గుడి ప్రక్కసందులో మొదటి యిల్లు వాళ్లది. మా ఊరి కాలువ గట్టు రోడ్డు నుంచి మా యింటికి వెళ్లడానికి ఆ యింటి ముందునుంచే వెళ్లాలి.

ఆ సమయంలో తను వీధి గుమ్మంలో కానీ, అరుగుమీద కానీ వుందంటే తప్ప కుండా పిలిచిఏదొకటి మాట్లాడుతుంటుంది. కలుపుగోలుగానే వుంటుంది. కాకపోతే కాస్తంత అహం వుంది.

దగ్గరకి వెళ్లి "ఏమిటి అనడి గాను. నాకు సమాధానం చెప్పకుండా, తన ప్రక్కగా కూర్చున్న ఆరేడేళ్ల అమ్మాయి రెక్క పట్టుకుని సీటు మీద నుంచి దించి, "వెళ్లి నీ అమ్మావాళ్ళ దగ్గర కూర్చో" అంది సీరియస్‌గా. ఆ పిల్ల బిక్కమొఖం పెట్టి అవతలి వైపు మూడు సీట్లలోనూ కూర్చున్న వాళ్ల దగ్గరకి వెళ్లిపోయింది.

ఆ వెంటనే "ఊ... కూర్చో" అంది భానుమతి.

"చాలా థాంక్స్ ఈ నాలుగు గంటలూ నిలబడే ప్రయాణం చేయాలేమో అని భయపడ్డాను" అని కృతజ్ఞత తెలియ జేశాను.

"ఎవరి పిల్లల్ని వాళ్ల దగ్గర పెట్టుకుని సర్దుకుని కూర్చుంటే సునాయాసంగా ఇంకో పదిమందికి జాగా వుంటుంది. తేరగా వేస్తున్న ప్రయాణం గనుక బారుగా చాపుకు కూర్చో వాలనుకుంటారు మనవాళ్లు! నువ్వు నిలబడ్డం చూసయినా వాళ్లు ఆ పిల్లని పిలిచి దగ్గర కూర్చోపెట్టుకుంటారేమో అనుకున్నాను. చివరకి ఆ పని నేనే చెయ్యాల్సొచ్చింది!" అంది తన అసంతృప్తిని వ్యక్త పరుస్తూ.

అసలు, ఆ పిల్ల తాలూకు వాళ్లెవరో చూద్దామని, నేను అటు ప్రక్కకి తలతిప్పే లోగా డ్రయివరు, లోపలి లైట్లన్నీ ఆర్పేశాడు. మవునంగా సీటుకి జారబడ్డాను.

బస్సు వేగాన్ని పుంజుకొంది. మునసబు గారు చెప్పిన 'జాగ్రత్త' గుర్తొచ్చింది. అంత స్పీడుగా వెళ్ళొద్దని చెబితే, ఆ డ్రయివరు నా మాట ఖాతరు చేస్తాడా? చాలో నేనే

ఎన్నెస్ 'కుసుమ'

నవ్వుకున్నాను.

"మధ్యాహ్నం మునసబుగారింటి దగ్గర భోజనాల వడ్డనలో చాలా కలివిడిగా కన్పించిన ఆ ఎర్రవోణీ అమ్మాయి ఎవరూ?"

చిన్నగా చిదానంగా భానుమతి అడిగిన ఆ ప్రశ్నకి ఉలిక్కిపడ్డాను.

బస్సులో లైట్లు ఆరిపోయిన మరుక్షణం నుంచీ అందరికీ కునికిపాట్లు మొదలయ్యాయ్. ఈ పెళ్లి పనుల్లో గత రెండు మూడు రోజులుగా విశ్రాంతి లేనందువల్ల నాకూ రెప్పలు మూతలు పడ్డాయ్. తనువేసిన ప్రశ్నకి ఆ మత్తు కాస్తా వదిలిపోయింది.

అయితే, ఆ అమ్మాయి గురించి తను నన్ను అంత కుతూహలంగా అడగడంలో ఆమె ఆంతర్యం అంతుపట్ట లేదు నాకు. అందుకనే, వెంటనే సమాధానం చెప్పలేకపోయాను.

"నా మటుకు మన ఊరి అమ్మాయిలా కన్పించ లేదు! చాలా హుషారయిన పిల్ల. అందంగా కూడా వుంది. ఎవరటా?" చాలా అనునయంగా అడిగింది.

ఆ విషయం తెలుసుకోవడానికే నన్ను అంత అభిమానంగా పిలిచి చోటిచ్చి ప్రక్కన కూర్చోబెట్టుకుందేమో అనిపించింది నాకు. మరో సారి అడిగించుకునే లోగా నాకు తెలిసిన భోగట్టా చెప్పేశాను—


ఆ అమ్మాయి పేరు శకుంతల. మునసబు గారి అమ్మాయి కమల అత్త వారింటికి ఎదురిల్లే ఆ అమ్మాయి వాళ్లది. ఆ రెండు కుటుంబాలకీ చాలా దగ్గర బంధుత్వం కూడా ఉందట. కమలకి ఆ అమ్మాయంటే చాల ఇష్టం. ఇంచుమించుగా రోజస్తమానూ ఆ శకుంతల, కమల దగ్గరే వుంటుంది. ఇది నేను స్వయంగా చూసిన విషయం.

ఈనాటి పెళ్లికొడుకూ, మునసబుగారి కొడుకూ అయిన కేశవ, నేనూ ఎలిమెంటరీ స్కూలు నుంచి బి.కాం., వరకూ కలిసి చదువుకున్నాం. మేం ప్రాణ స్నేహితులమని ఊళ్లో అందరకూ తెల్సు. కేశవకి ఉద్యోగం చేయాలన్న కోరిక లేదు. వాడికి రాజకీయాల పట్ల మంచి మోజుంది. అది గమనించే, మునసబు గారు వాడికి పెళ్లి తలపెట్టడం కూడా జరిగింది.

ఈ సంబంధం, కమల మామగారి ద్వారా వచ్చిందే! అందుకని, ప్రతి చిన్న విషయం ఆయన గారికి చెప్పిరమ్మని కేశవనీ, నన్నూ

తరిమేస్తుండే వారు మునసబుగారు. ఒక్కొక్కప్పుడు నేను ఒంటరిగా వెళ్లి ఈయన కబురు అక్కడందించి, ఆయన ఇచ్చిన సలహాను మోసుకొచ్చి మళ్లీ ఈయనకి చేరవేసేవాడిని.

అలా, మూడు నెలల వ్యవధిలో వాళ్ల ఇంటికి పది పన్నెండు సార్లు వెళ్లివుంటాను.



అన్నిసార్లు వెళ్లడం చేత, ఎప్పుడూ అదే యింట్లో కనిపించే శకుంతలతో నాకు కొంచెం పరిచయం ఏర్పడింది.

ఆమెకి పదిహేడు సంవత్సరాలుంటాయ్. టెన్త్ క్లాస్ పాసయిందిట. ఆ ఊళ్లో కాలేజీ లేక మరింక చదువు మానేసిందట. తెల్లగా వుంటుంది. గుండ్రటి ముఖం. అందమైన నొక్కుల జుత్తు. చిక్కటి వంపులు చక్కగా కనిపించే సుందరమైన విగ్రహం ఆమెది. కాగా, మహా సరదాగా మాట్లాడుతుంది.

"నువ్వు తన కొంగుపట్టుకు తిరగడం చూసినప్పుడే అనుకున్నాను. ఆ పిల్లతో నీకు ఇదివరకటి నుంచే పరిచయ ముండొచ్చని'' వ్యంగ్యంగా నవ్వింది భానుమతి.

నేను ఖంగుతిన్నాను. ఏం బదులు చెప్పాలో పాలుపోలేదు.



"రెండు ట్రిప్పులు నేను కూడా అక్కడ వడ్డించేను కదా! అప్పుడు చూశాను మీ వ్యవహారం! నువ్వంటే ఆ పిల్లకి ఇష్టమేలా వుంది. నువ్వు మోచెయ్యి తగిలించి నప్పుడల్లా ముసిముసిగా నవ్వుకునేది.''

మరింత నివ్వెరపోయాను. తన మాటల్లో నిజం లేదని కాదు! అంతమంది జనంలో, అంతటి మహా కోలాహలంలో అదెవరు గమనిస్తారులే అనుకోవడం నా పొరపాటన్న మాట!

"వూరికే అలా మోచెయ్యి తగిలించడం వరకేనా? ఆ భోజనాల సందడయ్యాక, ఏ ప్రక్కకయినా తీసుకెళ్లి, అక్కడా యిక్కడా చేతులు వేయడం కూడా జరిగిందా?''

ఆ విషయాన్ని ఆమె అంత సూటిగా అడిగేసరికి నేను వుండజుట్టుకుపోయాను. గొప్ప సిగ్గనిపించింది. "అబ్బబ్బె అదేం లేదు. భోజనాలు అవుతుండగానే బస్సులు వచ్చేశాయ్ కదా? ఇక ఇక్కడికి తరలి రావడానికి కావలసిన ఏర్పాట్లు వేయడంతోనే సరిపోయింది నాకు...'' అని ఏదో నసిగేశాను.

ఆ బస్సులో మెలకువగా వున్నది మేమిద్దర మేనేమో అనిపించింది నాకు. మా వెనక వైపు నుంచి గురకలు కూడా వినబడుతున్నాయ్. బస్సు మహా వేగంగా ముందుకి దూసుకెళ్లి పోతోంది.

"నీ ఫ్రెండు పెళ్లయిపోయింది. యిక నువ్వూ తొందరపడు'' అంది.

"ఉద్యోగం రావాలి. ఆ తరువాతే పెళ్లి.''

"నీ ఇద్దరన్నలూ ఉద్యోగాలు చేస్తూ ఊళ్లు పట్టుకుని తిరుగుతున్నారు. నువ్వూ ఊరొదిలి పారిపోతే యిక వ్యవసాయం చూసేదెవరూ? నన్నడిగితే మీ నాన్నకి సాయంగా నువ్వు ఇక్కడుండటమే మంచిది...''

"మా ఇంట్లోనూ ఈ మాటే అంటు న్నారు. ఒక వేళ నాకు ఉద్యోగం వచ్చినా, మా అమ్మ నన్ను వెళ్లనిచ్చేలా లేదు!''

"అంతే కదా మరి!'' అంటూ కిటికీ మూలకి జారబడింది తను.

నేనూ యింకేం మాట్లాడ లేదు. తల వెనక్కి వాల్చి రిలాక్సయ్యాను.

అనవసరంగా శకుంతల విషయం గుర్తు చేసి నా నిద్రపాడు చేసిందీ అమ్మగారు! శకుంతలా, వాళ్ల అమ్మగారూ కూడా వచ్చారు పెళ్లికి. కానీ, వాళ్లు ఈ బస్సులో లేరు. కమల అక్కతో పాటు ఉదయం బయల్దేరతారు.

భానుమతి కుడికాలు నా ఎడమ కాలుకి తగిలింది. యథాలాపంగా తలతిప్పి చూశాను.

ఆవిడగారి పయిట స్థానభ్రంశం చెందింది. జాకెట్లో నుంచి ఆ ఎద పొంగులు లీలగా అవుపిస్తున్నాయి. ఆ ప్రక్క విండోలో నుంచి పడుతున్న మసగ వెలుతురుకు సాయం, లోపల కూడా మరికాస్త వెలుగుంటే మరింత కనువిందయ్యేది నాకు...

నా ఆలోచనకి నేనే సిగ్గు పడ్డాను. 'తప్పు... పెద్దావిడ!' అని నన్ను నేను మందలించుకున్నాను. మళ్లీ కళ్ళు మూసుకుని జారబడ్డాను.

మరోసారి తన కాలు నా కాలుని రాసుకొంది.

అలా జారబడే రెప్పలు పైకెత్తాను. మళ్లీ ఇందాకటి పనిలో పడింది తను. కాస్తంత ఉక్కగా ఉండడం తనకా అవస్త కలిగిస్తుందో మ్మ! పయిటను కూడా సర్దుకోలేదు... ఓరకంట తనని గమనిస్తూ వుండిపోయాను.

ఒకటే అరా తక్కువగా ముప్పై వుండొచ్చు తన వయసు. చామనఛాయే. కానీ, ముఖంలో మంచి కళ వుంది. బాడీ స్ట్రక్చరు చాలా బావుంటుంది. సంపూర్ణంగా పెరిగిన సౌష్ట వాలు తనవి. మనిషి కొంచెం పొడవు కూడాను. సుమారుగా నా ఎత్తుంటుంది. ఒక్కడే కొడుకామెకి. అయిదో తరగతి చదువుతు న్నాడు. వాడిని తీసుకొచ్చి నట్టు లేదు!

సీటు మూలగా విండో మీదకి తలవాల్చి పడుక్కొంది తను. అలసట వల్ల ప్రయాణంలో కునుకు పట్టడం ఎవరికైనా సహజం! నిద్ర సిగ్గెరుగదంటారు! జాకెట్టు మీద ఆచ్ఛాదన లేదన్న విషయాన్ని తను గుర్తించక పోవడం, అందుకు ప్రత్యక్ష నిదర్శనాలు.

శకుంతలకి నేను మోచెయ్యి తగిలించడం గురించి తను అంత ఇదిగా అడగడం గుర్తొచ్చింది.

నా ఆలోచనలు ఎక్కడికో తీసుకుపోసా గాయ్ నన్ను.

అభిమానంగా పిలిచి కూర్చోడానికి చోటి చ్చింది కదా అని బుద్ధిగా వుండడానికి చాలా ప్రయత్నించాను. కానీ, నా వయసు నా నిగ్రహాన్ని ఛాలెంజ్ చేసింది...

ఊపిరి ఉగ్గ బట్టుకొని మోచేతిని అటు పోనిచ్చాను. ఎత్తుగా మెత్తగా తగిలిన తన వంటి స్పర్శకి వళ్లు అదోలా జిల్లుమన్నట్టనిపిం చింది. చిన్న భయం కూడా వేసింది. ఓ నిముషం ఆగి, మళ్లీ అదే పనిచేశాను.

"ఏయ్ ! నేను శకుంతలని కాదు— చెయ్యి తియ్ !"

తిన్నగా కూర్చుంటూ సన్నగా గొణిగింది తను. గుండె గుభిల్లు మనిపోయింది నాకు. అయితే, కంగారు పడకుండా అలాగే చలన రహితంగా వుండిపోయాను.

"సరేలే... వెధవ్వేషం! దొంగ నిద్ర నటించమాకు!" చెవిలో నోరుపెట్టి మరీ మందలించింది.

'అది నిజంగా కోపమైతే నా చేతిని విదిలించి కొట్టకపోయేదా?" అన్న సందేహం నా బుర్రలో తేలుకొండిలా తలెత్తింది.

వెంటనే కాస్త ధైర్యం కలిగింది. కళ్ళు విప్పాను. "మరేం లేదు... ఈ ఉక్కబోత వల్ల నువ్వు పడుతున్న అవస్థ చూడ్లేక, కాస్తంత నీకు సాయపడదామని చెయ్యి పెట్టాను. అంతే!" సాధ్యమైనంత అనునయంగా వాస్తవా న్ని అంగీకరిస్తూ సంజాయిషీ చెప్పుకున్నాను.

"గొప్ప సాయమే! ఇది ఎవరైనా చూస్తే కొంప మునుగుతుంది!" అంది గోముగా.

నవ్వుతూ చేయి వెనక్కి తీసుకున్నాను.

"ఇప్పుడు నీ వయసెంతా?" ఆసక్తిగా అడిగింది.

"ఇంకో పదిరోజుల్లో ఇరవై మూడొ స్తాయి."

"నువ్వూ అందంగానే వుంటావ్ గనుక, ఆ శకుంతలకీ నీకూ ఈడూ జోడూ చాలా బావుంటుంది.ఆ పిల్లని చేసు కోకూడదూ?"

"కమల అక్క కూడా ఈ మాటే అంది. పనిలో పనిగా, నువ్వూ ఎప్పుడయినా ఓ సారి తీరిక చేసుకొచ్చి శకుంతల గురించి ఓ మాట చెప్పావంటే మరింక తిరుగుండదు..."

"మరి ఉద్యోగం రావాలన్నావ్?"

"మరి ఉద్యోగం ఎందుకని కొట్టి పారేశావ్‌గా!"

"ఊహూ! చాలా మాటలు నేర్చేశావ్!" అంటూ మోచేత్తో సుతారంగా ప్రక్కలో గుద్దింది.

నేనింకేం మాట్లాడ లేదు.

చంటిగాడి గురించి అడిగాను. యిదే ముహూర్తానికి వాళ్ల ఆడపడుచు అత్తగారి వైపు బంధువుల ఇంట్లో కూడా ఏదో పెళ్లి వుందట. వరహాలరావు ఆ పెళ్లికి బయలుదేరు తుంటే చంటిగాడు కూడా మారం చేసి అతని వెంట వెళ్లాడట!

తను చెప్పిన ఆ చివరి మాట ఎంత వరకూ నిజమన్నది చెప్పడం కష్టం. టెంగురం గా నని ఒంటరిగా ఈ పెళ్లికి రావడానికని, తనే చంటిగాడిని మొగుడితో పంపించేసి వుండొచ్చు! అతగాడు ఆమెకి ఎదురు చెప్పలేడు. అదోమనిషి అతను! సంపాదన తప్ప అతనికి మరో ధ్యాసే వుండదు. బోలెడు ఆస్తి వున్నా, సవ్యమైన బట్టలు కూడా వేసుకోడు.

లోపునే మనం ఇళ్లకి చేరిపోతా మనుకుం టాను!" అన్నాను ఏదోకటి మాట్లాడాలని.

"నేనూ అదే ఆలోచిస్తున్నాను. మా ఇంటి వైపు వచ్చేవాళ్లు ఎవరూ లేరు - ఈ బస్సులో!" అంది, నా భుజం మీదకి తలవాలుస్తూ.

"నేను దిగబెడతాను"

"దిగబెట్టి వెళ్లిపోతే కుదరదు. ఇంటి దగ్గర ఎవరూ లేరు కదా!" అని గారంగా దీర్ఘం తీసింది.

నేను వెంటనే బదులు చెప్పలేకపోయాను.

"మరి నేను శకుంతల గురించి మీ అమ్మ గారికి సిఫార్సు చెయ్యొద్దా?" నోరగా నవ్వుతూ కొంటెగా చూసింది.

నా స్థానంలో ఎవరున్నా ఏం చేస్తారూ? ●

